ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Reg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	6-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజరు "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

112302

సంపుటి 11 : సంచిక 136 * సికిందరాబాద్ 17—2—1971 బుధవారం * 6 పేజీలు : 13 పైసలు

అత్యవసర చర్చలకై ఇస్లామాబాద్‌లోని పనరాయబారికి ఢిల్లీనుండి పిలుపు

పరిహారు చెల్లింపునకు పాకిస్తాన్ నిరాకరణ దృష్ట్యా మరికొన్ని చర్యలు తీసుకోవాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ బి.కె. ఆచార్యను అత్యవసర సంప్రదింపుల నిమిత్తం భారత ప్రభుత్వం స్వదేశానికి పిలిపించినట్టు అధికార వర్గాలు వారు నేడిక్కడ అన్నారు.

గతరాత్రి జలంధర్ నుండి రాజధానికి దేశాలను అప్పగించింది.

అయితే ఇది భారత పాకిస్తానుల పరస్పర సమస్య అని అందువల్ల దీనిలో జోక్యం చేసుకోనరాదని భారత ప్రభుత్వం అయా దేశాలకు చెప్పింది.

ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి అవకాశం లేదని స్పష్టంగానూ పాకిస్తాన్ అభ్యర్థనను కొట్టివేశాయి. భారత ప్రభుత్వంలో మిశ్రామతి చర్చలు జరిపి ఆ సమస్యలు పరిష్కరించుకొనవలసినదని కూడా ఆదేశాలు సూచించాయి.

పాకిస్తాన్ హైకమిషనర్ హైదర్ తమ ప్రభుత్వంతో సంప్రదించేందుకు ఆరు వేసమిత్తం ఈ నెల 16వ తేదీన ఇస్లామాబాద్ పిలుస్తున్నారు. ఇది మామూలు కార్యక్రమమైతప్పు దీనికి ప్రత్యేకత లేదని తలస్తింది. ఈ నెల 22వ తేదీన ఆయన తిరిగి రావలసివున్నది.

భారత విమానం మళ్ళింపు సమస్యపై పాకిస్తాన్ భారత ప్రభుత్వంతో ఒక విధంగాను విదేశీ రాయబారులతో మరో విధంగాను, భద్రతామండలి ఇంకొకవిధంగాను, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థతో వేరే విధంగాను రకరకాలుగా చెప్పినదని అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

కరాచీలో భారత వ్యతిరేక ప్రదర్శన

కరాచి, ఫిబ్రవరి 16 (రాయిటర్)

భారత గగన పరిధిగుండా పాకిస్తాన్ విమానాలు రాకపోకలు జరపరాదని నిషేధించడం పట్ల నిరసనగా పదర్శన జరుపుతున్న సమయం రెండువేలమంది దౌర్జన్య చర్యలకు తలపడడంతో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

భారత హైకమిషనర్ కార్యాలయానికి రావడానికి ఆ పదర్శకులు యత్నించారు. ఆ సందర్భంలో పదర్శకులకూ పోలీసులకూ మధ్య ఘర్షణ జరిగినది. పదర్శకులు రాళ్ళు రువ్వారు. ఆ ఘర్షణలో ముస్లిం లీగ్ పార్టీకి చెందిన ఇద్దరు రాష్ట్ర అసెంబ్లీ సభ్యులతోసహా 15 మంది పదర్శకులూ, పలువురు పోలీసులూ గాయపడ్డారు.

యు.పి.లో జనసంఘం మంత్రి రాజీనామా

లక్నో, ఫిబ్రవరి 16 (యు.ఎన్ ఐ)

ప్రభుత్వం కడసాధింపు దృష్టితో ఉద్యోగుల నుండి తొలగించిన వారిని తిరిగి ఆయా ఉద్యోగాలలోనికి తీసుకొనడంలో జాప్యం చేసుందటంపై ఆక్షేపణగా ఉత్తర ప్రదేశ్ వైద్యఆరోగ్య శాఖ [illegible] శ్రీ [illegible] రాజీనామా చేశారు.

డాక్టర్ కపూర్ లక్నో నుండి జనసంఘం అభ్యర్థిగా లోకసభకు పోటీచేస్తున్నారు. ఆయన తన రాజీనామా లేఖను ఈ సాయంత్రం ముఖ్యమంత్రి టి.ఎన్. సింగ్‌కు పంపారు.

కేరళలో ఉద్యోగుల వేతనాల హెచ్చింపు చర్చలు విఫలం

త్రివేంద్రం, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

నమ్మి లేస్తున్న కేరళ ప్రభుత్వ ఉద్యోగులు ఎనిమిది నుండి ఎనిమిదిన్నరకోట్ల రూపాయల మేరకు వేతనాలను పెంచమని కోరుతున్నారని ప్రభుత్వం వారి పతిపాదనను అంగీకరించే స్థితిలోలేదని కేరళ ముఖ్యమంత్రి సి అచ్యుతమేనన్ ఉద్యోగుల కార్యాచరణ సమితి నాయకులతో సంప్రతించిన అనంతరం పత్రికా పతినిధులకు తెలిపారు. ప్రభుత్వం స్వల్ప సర్దుబాటుతో నాలుగు కోట్ల రూపాయల మేరకు వేతనాలను పెంచదలుచుకున్నదని అంతకన్నా అధికంగా ఈ పద్దుపై ఖర్చుచేయలేదని ఆయన వివరించారు.

ప్రభుత్వం పత్యామ్నాయ పతిపాదనలు ఏమీ చేయదలవడంలేదని ఇంక ఈ వివాదమై సంప్రతింపులు ఇంతటితో ముగిశాయని తాము తలవదంలేదని మీనన్ అన్నారు.

26వ తేదీ సమ్మెలో తెలంగాణా ఉద్యోగులు పాల్గొనరని ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

ఆంధ్ర ఎన్.జి.ఓల సంఘం పిలుపునకనుసరించి ఈ నెల 26వ తేదీ జరిగే సమ్మెలో పాల్గొనరాదని నిర్ణయించినట్లు తెలంగాణా ఎన్.జి.ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి తెలంగాణా గ్రామ సేవకులు, గ్రామ సేవికల సంఘాధ్యక్షుడు శ్రీ జి. హన్మంతరావు నేడు పత్రికలతో పేర్కొంటారు.

తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏ విధంగా నిర్ణయంగైకొన్నట్లు వారు తెలిపారు.

"తెలంగాణా ఉద్యోగుల పోలిక కోర్కెలకు ఆంధ్ర ఉద్యోగులు వ్యతిరేకులు" కాబట్టి వారికి విడిగా ఉమ్మడి కోర్కెలంటూ ఉండే ప్రసక్తిలేదని ఆ ప్రకటనలో చెప్పారు.

ప్రధాని ఇందిరకు ఢిల్లీ హైకోర్టు నోటీసు

మంత్రుల పర్యటనల ఖర్చుల వివరాలు తెలియ జేయవలసిందిగా ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

మంత్రుల పర్యటనల గురించిన వివరాలు కోసం ఐదు ప్రతిపక్ష పార్టీలు పెట్టుకున్న దరఖాస్తుపై తదుపరి నిర్ణయం సమాధానం ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టులోని రాజ్యాంగ విషయాల సంబంధిత బెంచి ప్రధాని శ్రీమతి ఇందిరకు మరి ఆరుగురికి నేడు నోటీసు ఇచ్చింది.

శ్రీయుతులు ప్రకాశ్‌వీర్ శాస్త్రి (వి.కె.డి) ఎస్. ఎం. బండారి (జనసంఘ్) దయాభాయ్ నసేల్ (స్వతంత్ర) ఎస్ వెంకటరామ్ ఎస్ ఎస్ పి) ఎస్ డి మిశ్రా (ప్రతిపక్ష కాంగ్రెస్) దాఖలు చేసిన కొత్త దరఖాస్తును బెంచి రేపు విచారణకు స్వీకరిస్తుంది.

ఎన్నికల ప్రచారం కోసం ప్రధాని అధికార కాంగ్రెస్ ఇతర నాయకులు ప్రభుత్వ వాహనాలు విమానాలు ఇతర సౌకర్యాలు వినియోగించుకోకుండా నిరోధించాలని కోరుతూ వీరు ఈ నెల 8న దాఖలు చేసుకున్న పిటిషన్‌ను కూడా బెంచి పై పిటిషన్‌తో పాటు విచారణకు స్వీకరిస్తుంది.

ప్రధాన మంత్రిపై అలహాబాదు హైకోర్టులో మరో రిట్

అలహాబాద్, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

శ్రీమతి ఇందిరా గాంధీ ఏ అధికారంతో భారత ప్రధానిగా ఉన్నదని ప్రశ్నిస్తూ ఒక కోర్టు రిట్ దరఖాస్తును అలహాబాద్ హైకోర్టులో ఉత్తర ప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్ర పార్లమెంటరీ కమిటీ సభ్యుడు శ్రీ ధర్మవీర గోస్వామి నేడు దాఖలు చేశారు.

ప్రాథమిక వాదం విన్న తర్వాత ఈ నెల 22న విచారణ తేదీగా న్యాయమూర్తులు శ్రీ ఎస్ కె వర్మ శ్రీ కె ఎల్ సింగ్ నిర్ణయించారు.

అవామీలీగ్ లెజిస్లేటివ్ విభాగం నాయకునిగా రహమాన్ ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో మెజారిటీ పార్టీ అయిన అవామీలీగ్ చీఫ్ విప్ మిజిబుర్ రహమాన్‌ను పార్టీ లెజిస్లేటివ్ విభాగానికి నాయకునిగా సయ్యద్ వజాలీ ఇస్లాం పేరును ఉపనాయకునిగాను ఎన్నుకున్నది.

ఎన్నికల తర్వాత తీవ్రస్థాయిలో గోరక్షణ ఉద్యమం

పూరీ శంకరాచార్య ప్రకటన

జలంధర్, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

లోకసభ ఎన్నికల పూర్తి అయిన అనంతరం గోవధ నిషేధోద్యమాన్ని తీవ్రతరం చేస్తామని పూరీ శంకరాచార్య చెప్పారు.

విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించడం కోసం రోజుకు మూడు వేల గోవులను వధిస్తున్నారని నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాటాడుతూ ఆయన చెప్పారు.

ఆ నిషేధంవల్ల పభుత్వానికి నష్టం వాటిల్లితే దానిని భర్తీ చేసే నిమిత్తం 'గో రక్షణ పన్ను' వేలంచడానికి హిందువులు సిద్ధంగా ఉన్నారనికూడా ఆయనచెప్పారు.

అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమ్మె విరమణ

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

ఫిబ్రవరి 10 నుండి ప్రారంభించిన అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమ్మెను నేడు త్రైపాక్షిక ఒప్పందం కుదిరిన మీద విరమించుకున్నారు.

ప్రతినెల మొదటి వారంలోనే అధ్యాపకులందరికీ వేతనాలు అందే విధంగా ఒక నూతన సూత్రాన్ని ఏర్పరచారు. ఇది 1971 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది. మే 1971 నుండి పెండింగ్ వేతనాలకు సంబంధించి 1970-71 సంవత్సరానికిగాను పభుత్వపరంగా అధ్యాపకులకు 15 రోజులు ఏప్రిల్‌లోనే విడుదలైన విషయం ప్రస్తావనకు వచ్చినది. ఈ అర్థిక సంవత్సరాంతంలోగా వేతనాల బకాయిల చెల్లింపు జరుగునని నిర్ణయమైనది.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమానాలు దాడిచేస్తున్నట్టు వెల్లడి

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 16 (రాయిటర్)

అమెరికా విమానాలు గత మూడు రోజులుగా ఉత్తర వియత్నామ్‌పై బాంబుల వర్షం కురిపిస్తున్నాయని హానోయ్ రేడియో ఆరోపించినది.

అధికార కాంగ్రెస్‌ను పూర్తి మెజారిటీచేయ అవకాశాలు పుష్కలం

కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

వచ్చే జనరల్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటి వచ్చే అవకాశాలు ఎంతమాత్రంలేవని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడుఇక్కడ అభిప్రాయం వ్యక్త పరిచారు.

వామపక్షాలకు బలాధిక్యతఉండే కొత్త పార్లమెంటును ఎన్నుకోవలసిన అవసరం ఉన్నదని శ్రీ రాజేశ్వరరావు ఒక పత్రికా గోష్ఠిలో అన్నారు.

"వామపక్షాలను దూరంగా ఉంచడానికి శ్రీమతి ఇందిరాగాంధీ వయత్నించవచ్చునని, బహుశా వామపక్షాల అండదండలు లేకుండా అమె తీవ్ర సంస్కరణలను చేయలేదు" అని ఆయన అన్నారు. ఆమె పార్టీలో మితవాద అభివృద్ధి నిరోధకులు చాలా మంది ఉన్నారని ఆయన ఆరోపించారు.

1967 జనరల్ ఎన్నికలలోకంటే తమ పార్టీకి ఈనాడు హెచ్చుగా విజయావకాశాలు ఉన్నాయని అయిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఒక అంగీకారానికి వస్తే ఇంకా ఎక్కువ స్థానాలను గెలుచుకొనగలుగుతామని ఆయన వివరించారు.

బెంగాల్‌లో మార్క్సిస్టులు తమ పార్టీకి వ్యతిరేకంగా విధ్వంసకృత్యాలు సాగిస్తున్న దృష్ట్యా ఉభయ పార్టీల మధ్య ఒప్పందానికి అవకాశాలు లేవని, మార్క్సిస్టులు తమకు వ్యతిరేకంగా సాగిస్తున్న ప్రచారాన్ని ఆపితే, ఎన్నికలు ఉభయ పార్టీలకు అనుకూలం కాగలవనీ అయిన అన్నారు.

ఇందిరకాంగ్రెస్‌ను కమ్యూనిస్టుపార్టీని గెలిపించడానికి సోవియట్ యూనియన్ కనకవర్షం కురిపిస్తున్నదనే ఆరోపణలను ఆయన ఖండించారు.

పాకిస్తాన్ చైనారోడుపై రాకపోకలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (యు.ఎన్ ఐ)

గిల్గిత్‌పేరుగా పాకిస్తాన్ చైనాలను కలుపుతూ పాక ఆక్రమిత కాశ్మీర్‌లో నిర్మించిన రోడుపై నేటి నుండి రాకపోకలు ప్రారంభమైనవి.

ప్రధాని ప్రకటన తర్వాత ప్రజాసమితి విధానం స్పష్టీకరణ అవసరం

బాకర్ అలీమిర్జా ప్రకటన

సికిందరాబాద్, ఫిబ్రవరి 16

1977లో తెలంగాణ శాసనసభ్యులలో ముడింట రెండువంతుల మంది ప్రత్యేక రాష్ట్రాన్ని కోరేపక్షంలో అలోచిస్తామని ప్రధాని ఇందిర ఇటీవల చేసిన ప్రతిపాదన బుట్టదాఖలా అయినందున ప్రజాసమితి అభ్యర్థులు లోకసభకు ఎన్నికయ్యేపక్షంలో వారు, ఇందిర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తారని డాక్టర్ చెన్నారెడ్డి స్పష్టం చేయాలని సికిందరాబాద్ పార్లమెంటరీయోజకవర్గంనుండి పోటీచేస్తున్న బాకర్ అలీమిర్జా ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

తెలంగాణను ఇస్తామని నూతనపాయంగానైనా ప్రధాని ఇందిర అంగీకరించనంతవరకు అమె ప్రభుత్వాన్ని బలపరచరని లోకసభకు ఎన్నికయ్యే ప్రజాసమితి సభ్యులు తెలంగాణను ఈ పథంలో పరిశీలించరని ప్రజాసమితి విధానాన్ని వివరించవలసిన అవసరత ఉందని మిర్జా అభిప్రాయపడినారు.

ఆయన తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు;

ప్రధాని తెలంగాణను కేవలం స్వానికి సమస్యగా భావించుచున్నారు. నేడు కాకున్న కొన్నాళ్ళకైనా ఆర్థికపరిణామాలు తలెత్తి మెలుకువ తెలంగాణకు రాష్ట్ర ప్రతిపత్తిని ఇచ్చు విషయమై నిర్ణయం తీసుకొనవలసి వస్తుంది. రెండు దశాబ్దాల క్రితం రోజు లక్షల జనాభాకల హిమాచల్ ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. హిమాచల్ ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని ఇవ్వడం వెనుక సమస్యా కానప్పటికంటే పన్నా విశాలమైన 140 లక్షల జనాభాకల తెలంగాణ సమస్య స్థానికం ఎలా అవుతుంది? తెలంగాణ ప్రజలు రాష్ట్రం కొరకు చేస్తున్న త్యాగాలు వేలాది. ప్రజాసమితి పార్లమెంటు సభ్యులు ప్రధానమైన సమస్యను ప్రజల కు నెట్టి [illegible] ప్రధాని అభ్యుదయ విధానాలకు ఓటు చేస్తూ కూర్చుంటారా? ప్రధాని వివరణపై వారు తమ అసమ్మతిని వ్యక్తం చేయడం అక్షేపణ తెలపడం నవ్యమైనా ప్రధాని ప్రసంగించిన సభలో వేదికపైకి పోలీసులు పిలవడం సరికాదు.

అనుమానాస్పదపరిస్థితుల్లో కిషన్‌గఢ్ మహారాజా మరణం

జైపూర్, ఫిబ్రవరి 16 (యు.పి.ఐ)

కిషన్‌గఢ్ మహారాజా శ్రీ నవరంగ్‌సింగ్ నేడు తెల్లవారుజామున ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలో తన కారులో మరణించి పడియుండగా కనుగొన్నారు.

ఆయన మృతదేహాన్ని శవపరీక్షకై కిషన్‌గఢ్ ఆస్పత్రికి పంపించారు.

శ్రీనవరంగ్‌సింగ్ రాజస్థాన్ శాసనసభలో స్వతంత్రపార్టీ సభ్యుడు.

జనసంఘ నాయకుని హత్యకై నక్సలైట్లు కుట్ర చేసినట్టు ఆరోపణ

పోలీసు అధికారి వెల్లడి

చండిగఢ్, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

పంజాబ్ జనసంఘం అధ్యక్షుడు దాస్టరీ బలదేవ్‌ప్రకాశ్‌ను హత్యచేయడానికి నక్సలైట్లు పన్నిన కుట్రను తాము భగ్నంచేస్తున్నట్టు పంజాబ్ పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

దాస్టరీ బలదేవ్‌ప్రకాశ్ రక్షణకు అవసరమైన చర్యలు తాము గైకొంటున్నామని కూడా ఈ అధికారి చెప్పారు. ఈ కుట్రగురించి అయిన ఇతర వివరాలేమీ చెప్పలేదు.

అమృతసర్ లోకసభ నియోజకవర్గం నుండి డాక్టరీ ప్రకాశ్ పోటీ చేస్తున్నారు.

జ్యోతిబాసుపై బెంగాల్ ప్రభుత్వ ఆరోపణ ఖండన

కలకత్తా, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ.)

తమపార్టీకి వ్యతిరేకంగా "కుట్రపన్నుతున్న" పోలీసుల జాబితాను అయారు చేస్తున్నామని, తమపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు వారిపై తగినచర్య గైకొనగలమని మార్క్సిస్టుపార్టీ నాయకుడు, బెంగాల్ మాజీముఖ్యమంత్రి శ్రీజ్యోతిబాసు ఒకబహిరంగ సభలో అన్నట్లు ఆరోపిస్తూ బెంగాల్ ప్రభుత్వం నిన్నవిడుదలచేసిన పత్రికా ప్రకటన "ద్వేషంతో కూడుకున్న తలుకథ" అని మార్క్సిస్టు పార్టీ నేడు ఖండించింది.

"అబద్ధాలను, నిందలను సృష్టించేందుకు పరిపాలనాయంత్రాంగాన్ని కొందరు కేంద్ర కాంగ్రెస్ నాయకులతో మిలాఖత్ అయ్యారన్న ప్రజల అనుమానాన్ని ఇది దృఢపరుస్తోందని" మార్క్సిస్టు పార్టీ రాష్ట్రశాఖ విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ జ్యోతిబాసు "కలకత్తాకు తిరిగి వచ్చిన"తరువాత ఈవిషయమై "అనవసరమైన ప్రకటన" చేశారని ఆ ప్రకటనలో హామీ ఇచ్చారు.

పోలీసులకు జ్యోతిబాసు బెదరింపుపట్ల బెంగాల్ ప్రభుత్వం ఆక్షేపణ

కలకత్తా, ఫిబ్రవరి 16 (యు.ఎన్ ఐ.పి.టి.ఐ)

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకంగా "కుట్రపన్నుతున్న" పోలీసు ఉద్యోగులజాబితాను తయారుచేస్తున్నామనీ తమ పార్టీ అధికారంలోకి వచ్చినపుడు వారిపై తగినచర్య గైకొనగలమని శ్రీ జ్యోతిబాసు చేసినట్టు చెబుతున్న ప్రకటన అత్యంత అభ్యంతరకరమైన విషయంగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపరిగణిస్తున్నది.

ఆ విధమైన ప్రకటనచేయడం న్యాయాన్ని నిష్పక్షపాతంగా అమలుజరపవలసిన రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతస్థాయి సమావేశాలు జరిపి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన పత్రికాప్రకటనలో చెప్పారు.

పోలీసు సిబ్బందిలోనూ ప్రభుత్వోద్యోగులు యున్నందున తమ అభిప్రాయాలు దర్శనాలను నిష్పాక్షికంగా నిర్వర్తించాలని శాసనాలు రాజ్యాంగం నిర్దేశిస్తున్నాయి. ప్రత్యేకించి, పోలీసు యంత్రాంగంపైకాంతి నిన్నటి అనంతరం, నిన్న రాజభవనలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో గవర్నర్ శ్రీ ఎస్ పి ధావన్, ప్రధాన సలహాదారు శ్రీ టి టి టాంప్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్, నగర పోలీసు కమిషనరు హాజరై కార్యదర్శి పాల్గొన్నారు.

ఆ ప్రకటన యథార్థమే అయితే, అధికారంలోకి రాకపూర్వమే తమ పార్టీని బలపరచాలని రాష్ట్రపోలీసు యంత్రాంగాన్ని బెదరింపులద్వారా ఒక రకపు పుల ద్వారా రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని బహిరంగంగా కోరడమే అవుతుంది. అదే అధికారంలోకివస్తే రేపటి రోజున రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా పరిపాలన సాగిస్తామని బెదరించడమే అవుతుంది. ఈ పరిస్థితి విరుద్ధమని ప్రభుత్వం జారీచేసిన పత్రికాప్రకటనలో అభిప్రాయపడింది.

ప్రభుత్వోద్యోగులకు పూర్తి రక్షణ ఉండుందని ప్రభుత్వం హామీ ఇస్తున్నదనీ పత్రికలు కానీ, రాజకీయ పార్టీలు కానీ ఉద్యోగులను ఉద్రేకపరచడం పోలీసులకర్తవ్యం నష్టాలకు తాము అతీతులమని, తమను పోలీసులు ప్రత్యేకాభిమానంతో చూడాలని ఏ వ్యక్తికానీ ఏ పార్టీకానీ కోరడానికి వీలు లేదు. ఆ వార్తలుయథార్థమే అయితే అధికారంలోకి రాకపూర్వమే తమ పార్టీని బలపరచాలని ఒక రాజకీయ పార్టీ పథకాల ద్వారా రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని బహిరంగంగా కోరడమే అవుతుంది. తాము అధికారంలోకివస్తే రేపటి రోజుకు రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా పరిపాలన సాగిస్తామని బెదరించడమే అవుతుంది. ఈ పరిస్థితి విరుద్ధమని ప్రభుత్వం జారీచేసిన పత్రికాప్రకటనలో అభిప్రాయపడింది.



పంచాంగం

బుధవారం–ఫిబ్రవరి 17

స్వస్తిశ్రీ దాంద్రమాన సాధారణనామ సంవత్సర మాఘ కృష్ణ నవమి రాత్రి (తెల్లవారుజామున) గం॥ 5-16 ని॥ల వరకు. తదుపరి అష్టమి స్వాతి ఉదయం గం 11-25 ని॥ల వరకు తర్వాత విశాఖ వర్జ్యం సాయంత్రం గం. 5-20 ని॥ల నుండి గం. 7-08 ని॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్తవ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకు. ఉద్యోగ ప్రయత్నములకూ సృక్యులేషన్‌కూ, క్షౌరరంగసంబంధ విషయములకూ గృహవసతి యందు మార్పులకూ, బంధు మిత్రుల నుండి సహాయా పేక్షకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాటక చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం:- వెండిబంగారములు స్థాకులు షేర్లధర హెచ్చును. నూనెలు నూనె గింజలు ప్రతి, జనవసార, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 17 ఫిబ్రవరి 1971

మన రాష్ట్రము: అర్ధాంతర ఎన్నికలు-(4)

భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదమనేది ఎటువంటి పరిస్థితులలోనూరాదని అమెరికన్ మేధావి ఒకాయన ఢంకా బజాయించి ప్రకటించాడు; తన జోస్యాన్ని గ్రంథస్తం చేశాడు;-ప్రజాస్వామ్యం యిక్కడ క్షేమముగా ఉంటుందన్నాడు.

ఆయన విశ్వాసానికి అధారాలేమిటి?- బోలెడు దేనికి, ఒకేఒక అధారం చాలునన్నాడు;-అక్కడక్కడ కొన్ని ప్రాంతాలను మినహాయిస్తే, దేశం మొత్తం మీద జనకూహ్యానికి "ప్రజాస్వామ్యం" అంటే ఏమిటో తలా-తోకా తెలియదన్నాడు:- వాళ్ల జీవితానుభవాలకు అతీతమైన ఒకానొక వ్యవస్థకు, దాని లక్షణాల సంపుటికి, ప్రమాదం వచ్చిందో, సురక్షితముగా ఉందో, పోల్చుకునేశక్తి జనావళికిలేదు; అంచేత ప్రమాదం అనే సమస్య ఎక్కడిది?-ప్రజలకు రాజకీయ పరిజ్ఞానం రానంతవరకూ పాలకులు ఎటువంటి విధానాలవలంబించినా, అవన్నీ ప్రజాస్వామ్య సరళి పరిపాలనలో భాగమని జనం భావిస్తారు;-అక్కడక్కడ కొందరికి సందేహాలువచ్చినా, పాలకులు తమ తర్కప్రావీణ్యాన్ని గట్టిగా ప్రయోగిస్తేచాలును, సందేహాలన్నీ పటాపంచలవుతాయి:- అనగా ప్రజాస్వామ్య జీవనవిధానం ఉంటేగదా ప్రమాదానికి అస్కారం ఏర్పడుతుంది?-అసలు ఉనికి లేనిదానికి హానీ, శ్రేయస్సూ, ఎలా సంభవిస్తుంది, చేకూరుతుంది?

అమెరికన్ మేధావి అభిప్రాయంలో అతిశయోక్తి లవలేశమూ లేదు;-అతడి తప్పిదం ఒకటే;-యథార్థాన్ని వ్యంగ్యధోరణిలో వివరించాడు:-చునం నున్నిత హృదయులమని తెలిసినా, ఇక్కడి పరిస్థితిని ఉన్నదున్నట్లు వర్ణించాడు;-క్షమించరాని నేరమది.

అర్ధాంతర-ఎన్నికలలో సానిక సమస్యలనూ, జాతీయ సమస్యలనూ, విడదీసి, కేవలం జాతీయ విధానాలకుమాత్రమే ప్రాధాన్యమిచ్చి, ప్రజలు తీర్పుచెప్పాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పదేపదే ప్రబోధిస్తున్నారు.

జాతీయాభ్యుదయ పథకాలు, సెక్యులర్ విధానం. సోషలిజమ్,- అవి ముఖ్యమన్నారు:-చాలా ప్రముఖమైన పాలసీలవి:- దేశాభిమానులెవరూ వాటిని వ్యతిరేకించడంలేదు;-వాటిని శ్రీమతి గాంధీ ఇవాళ కొత్తగా కనిపెట్టినట్లు ప్రచారం కొనసాగడం విచిత్రం;- రాజకీయ స్వాతంత్ర్యం సాధించిన క్షణంనుండీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ "సెక్యులర్" పాలసీని అనుసరిస్తున్నాయి;- పంచవర్ష ప్రణాళికలను 1951లో పండితనెహ్రూ ప్రారంభించారు;- 1954 ఆవడి సమావేశంలో, "ప్రజాస్వామ్య సోషలిజమ్" ధ్యేయాన్ని కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది;-నూతనత్వం ఎక్కడుంది?

అందువల్లనే, ఎంత భారీప్రచారంచేస్తున్నా జాతీయ విధానాల గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు;-స్థానిక, ప్రాంతీయ సమస్యలకే అత్యధిక ప్రాముఖ్యం వచ్చింది;-శ్రీమతి గాంధీ మొన్న మన రాష్ట్ర రాజధానికి వచ్చారు;-ప్రత్యేక తెలంగాణా సమస్య ఎదురైంది;-చిన్న రాష్ట్రాలఏర్పాటు వాంఛనీయం కాదన్నారుప్రధాని;- హిమాచలప్రదేశ్, మేఘాలయ -అవి చిన్న రాష్ట్రాలుకావా?- వాంఛనీయం కాకపోయినా, అక్కడి ప్రజలు తమకు ప్రత్యేకరాష్ట్రాలు విధిగా అవసరమన్నారు;-శ్రీమతి గాంధీ అంగీకరించారు; అక్కడి పరిస్థితులు భిన్నమైనవని ఎంతగా తర్కప్రావీణ్యాన్ని ప్రదర్శించినా ద్వంద్వప్రమాణాలననుసరించారనే యథార్థాన్ని మభ్యపెట్టలేరు.

రాయలసీమలో అభ్యర్థులు ఎంపిక సూత్రాలువేరు;-తెలంగాణా ప్రాంతంలో అనుసరించిన పద్ధతి భిన్నమైనది; కోస్తా జిల్లాలలో పరిస్థితి యింకొకవిధంగాఉంది; అభ్యుదయ పాలసీలు, సోషలిజమ్, సెక్యులర్ విధానాలూ అవన్నీ ప్రచారానికి ఉపకరిస్తున్నాయి,-ఆచరణలోమాత్రం పెత్తందారీతనం రాజ్యమేలుతున్నది.

జననంఘాన్ని ప్రజాకంటకులవలె చిత్రిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు, రాయలసీమలో ముస్లిమ్‌లీగ్ విజృంభణగురించి మౌనంవహించారు:-ముస్లిమ్‌లీగు ఏకకంఅభ్యుదయపార్టీ?- శ్రీ నీలం సంజీవరెడ్డిగారు. ప్రగతిభావాలలో. దేశాభిమానంలో, జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌కంటె తీసిపోయారా?- చివరకు పార్లమెంటు సభ్యత్వానికి సైతం ఆయన అర్హుడుకాదని భావించేవరకూ ప్రచారం దిగజారింది;-నిన్నమొన్నటివరకూ నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌లో చండశాస్కరుడు; నేటి అభ్యుదయ నాయకులు ఆయనను సమీపించడానికి భయపడేవారు;-ఇవాళ?- ఆయన ఇంచుమించు అజ్ఞాతవాసం చేస్తున్నారు; పోనీ, వయోభారం పైబడిందనుకుందామా?-"యువతరుమ్కుల"లో చాలామందికంటె సంజీవరెడ్డిగారు వయస్సులో చిన్నవారు;-ఇవాళ "పంక్తిబాహ్యుడు".

నేటి అధికార నాయకులు రేపు,-ఎల్లుండి, పదవులు కోల్పోవచ్చును; అప్పుడు వాళ్లకుకూడా అజ్ఞాతవాసమే శరణ్యంకదా?

విశాఖపట్నంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు పోటీచేస్తున్నారు;-ఆయనకు ప్రత్యర్థిగా శ్రీ పి. వి. జి. రాజుగారు నిలబడ్డారు;- విశ్వనాథంగారిని అధికారకాంగ్రెస్‌పార్టీ సమర్థిస్తున్నది;-మంచిది;- ఐతే, నిండుగా, మనస్ఫూర్తిగాబలపరచి, సౌకర్యాలందిస్తున్నదా?-

శ్రీకాకుళంజిల్లా పశ్చిమ, దక్షిణ ప్రాంతాలు. విశాఖ జిల్లాలో అధిక భాగం. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో కొన్ని కీలక ప్రాంతాలు, క్షత్రియుల స్వాధీనంలోఉన్న "అభేద్యదుర్గాలు";- ఇతరులు తేరిమాడలేరు;-అధికార కాంగ్రెస్‌లోని "ముఖ్యనాయకులు" కొందరు విశ్వనాథంగారిని ఓడించాలని కంకణమూ, వీరగంధమూ, ధరించారని వినికిడి;-కారణాలను వివరించనక్కరలేదు.

అధికార-కాంగ్రెస్‌లోనే బోలెడన్ని సిండికేట్లు ఉన్నాయి;- కుల, మత, దురభిమానాలున్నాయి:-సెక్యులరిజమ్, సోషలిజమ్, జాడలెక్కడున్నాయి?

రాజమండ్రి నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి ఒక సంపన్న జమీందారు:-కొన్ని పరిశ్రమల యజమాని;- ఆయన గొప్ప అభ్యుదయవాదియనీ, సోషలిస్టుఅనీ, యింతవరకూ ప్రజలు గ్రహించలేదు:-ఇవాళ తెలుస్తున్నది.

జననంఘం "అంటరాని" పార్టీకావచ్చును:-ప్రధాని స్పష్టంగా హెచ్చరిస్తున్న తరవాత. అంగీకరించితీరాలి;-దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో జననంఘంవాళ్లు ఎన్నడైనా జైలుకు వెళ్లారా, లాఠీ దెబ్బలు తిన్నారా, అని యిటీవల శ్రీమతి గాంధీ ప్రశ్నించారు:- అలాంటి పుణ్యకార్యాలు జననంఘం అప్రాచ్యులు ఎన్నడూ చెయ్యలేదు;-కాని, జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్. జనాబ్ మహమ్మద్ కోయా,-అధికార కాంగ్రెస్‌పార్టీ సహకారంతో హైదరాబాద్ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న జనాబ్ బద్రుద్దీన్‌తయ్యబ్‌జీ,-వీరిలో ఎవరూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనలేదు:-జనాబ్ ఇస్మాయిల్ గారు మొదటినుండీ ముస్లిమ్‌లీగ్ నాయకులు;-దేశ విభజనను ఆనాడు సమర్థించినవారు;- ముస్లిమ్‌లీగుతో పొత్తుకుదుర్చుకున్న అధికార కాంగ్రెస్‌వారు. జననంఘాన్ని దూషిస్తున్నారు:-స్పష్టమైన కారణాలు తెలియవు;-తమ చర్యలన్నీ అభ్యుదయవాద సంజనితమైనవి.

రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోనూ మూడురకాల అవకాశవాదం అలముకుంది;-ఐనా ఫరవాలేదు;-జనావళికి "సోషలిజమ్" నినాదం వీనులవిందుగాఉంది;-అభ్యుదయం వస్తున్నదంటే సంతోషంతో ఎదురుచూస్తున్నారు:- "సెక్యులరిజమ్" అంటే హిందూమతాన్ని ద్వేషించడం, అవమానించడం, అని రూఢిగా నిర్ధారించారనే సంగతి ప్రజలకు తెలియదు: దేశానికి ఆశాజ్యోతి శ్రీమతి ఇందిరాగాంధీ; దర్శనభాగ్యం కలిగితేచాలు జన్మతరించినట్లు జనావళి భావిస్తున్నారు:-బాటకు అటూయిటూ నిలబడి పాదాభివందనం చేస్తున్నారు:-ప్రజలకు సిద్ధాంతాలూ, ఆశయాలూ ఆచరణలో పరిపాలనా విధానం-అవేవీ ముఖ్యంకావు;-వ్యక్తి ఆరాధన కోసం తహతహలాడుతారు:-అన్ని కూ ధలూ చిటికెలో మరిచిపోతారు.

ప్రజాస్వామ్య విలువలు సంఘంలో ఏకసించడానికి యింకా ఎన్ని దశాబ్దాలు కావాలో ఊహించడం అసాధ్యం;-అందుకే మన దేశంలో ప్రజాస్వామ్యానికి యిప్పట్లో ప్రమాదం లేదని అమెరికన్ మేధావి అభయమిచ్చాడు.

విదేశ దౌత్యకార్యాలయాల ఉన్నతాధికారులు దేశంలోని తక్కిన ప్రాంతాలతోపాటు మన రాష్ట్రంలో కూడా పర్యటిస్తున్నారు:-రాజకీయ వాతావరణాన్ని గమనిస్తున్నారు:-కేవలం ప్రేక్షకులవలే తిలకిస్తున్నారా, లేక కొన్ని వర్గాలకు రహస్యముగా చేయూతనిస్తున్నారా?-విదేశాలవారి జోక్యం లవలేశమూ లేదని కేంద్రం హామీయిచ్చింది;-అంచేత ప్రజలందరూ నిశ్చింతగా ఉండవచ్చును.

నగరంలో గోడలపై ఎన్నికల ప్రాతలు; ఇండ్ల యజమానుల గోడు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 16

హైదరాబాద్ నికింద్రాబాద్ జంటనగరాలనుండి ఈ అర్ధాంతర ఎన్నికలలో లోకసభకు పోటీచేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థలాల అన్వేషణ ఒక భాగంగా మారినది.

పతిరాత్రి వాలంటీర్లు రంగు డబ్బాలు బ్రష్‌లు తీసుకొని అభ్యర్థుల ఎన్నికల చిహ్నాలను నినాదాల వ్రాయడానికి గోడలపై స్థలాలను వెదుకుచున్నారు ఎక్కడ చూసినా ఎన్నికల చిహ్నాలు నినాదాలతో నిండిన గోడలే కాన్పిస్తున్నాయి. కొందరు అభ్యర్థుల వాలంటీర్లకు గోడలపై తమ ప్రచారకార్యక్రమాన్ని కొనసాగించడానికి నలం లభించడంలేదు పీడులలోని గోడలన్నీ ఎన్నికల చిహ్నాలతో బాసిల్లుతున్నాయి కొత్తగా రంగులు వేయించిన గోడలు ఎన్నికల ప్రచారానికి ఎంతో అనువుగా కన్పిస్తున్నాయి

కాంపౌండు గోడలపై అభ్యర్థుల ఎన్నికల ప్రచారాలను కొనసాగించడానికి గృహ యజమానుల అనుమతితో నిమిత్తంలేదు అర్ధరాత్రి అంతా ఇంట్లో నిద్రపోతూ ఉంటారు అదేకాక ఎన్నికలలో పోటీ చేసేవారంతా ప్రజా సంక్షేమానికి కృషిచేయడానికి కంకణం కట్టుకున్నవారని అక్కడివారి భావమే ఎన్నికల ప్రచారం కావున గృహయజమానుల అనుమతి అనవసరమని కార్యకర్తల భావన ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులలో సయోధ్య కాన్పించకపోయినా గోడలమీద ఎన్నికల ప్రచారంలో కాన్పిస్తున్నది. గోడలమీద వాతలు ఎన్నికల వాగ్దానాలు "గోడలమీద వాతల" పేరువలను స్ఫురింప చేస్తున్నాయి.

కొన్ని చోట్ల ఇండివిజువల్‌కు ఓటు చేయండనే నినాదంతోపాటు ఆయన ఎన్నికల చిహ్నంగా పారగుర్తు (వజ్రనమిత) ఉన్నది మరికొన్ని స్థలాలలో టి. వి. ఎస్. అభ్యర్థికి ఓటు చేయండి. అనే నినాదానికి ఇరుప్రపులా పార, చెట్టు గుర్తులున్నాయి గోడలమీద స్థలాలు దొరకకన్పించే నినాదాలు ఎన్నికల చిహ్నాల అయోమయావస్థ నేడు రాజకీయస్థితి దర్పణంగాఉన్నది కొన్ని బస్తీలలో 1967లో గోడలపై వ్రాసిన ఎన్నికల నినాదాలు చిహ్నాలు ఇంకా చెరగలేదు. ఈ ఎన్నికల కాలజాన కొందరు గోడలకు రంగులు వేయించికొనగల స్థితిలో ఉండి కూడా రంగులు వేయించుకొన సాహసించలేక పోతున్నారు

గోడలపైన ప్రచారంలో ప్రజాసమితే ముందుగా ప్రవేశించినా ఇతర పార్టీలు. అభ్యర్థులు గోడలమీద వాతల కార్యక్రమంలో ప్రవేశించి తీవ్రంగా పోటీ పడుతున్నారు. గోడలమీద చోటు దొరకక ఎన్నికల ప్రచారానికి ఇప్పుడు సిమెంటు రోడ్డును ఫుట్‌పాత్‌లను ఉపయోగించుకుంటున్నారు అధికారకాంగ్రెస్ మాత్రమే గోడలమీదపోస్టర్లను అంటించగలిగేస్థితిలో ఉన్నది మిగతాపార్టీల అభ్యర్థులకు అస్థోమత కేవలం నవలను వాతలతోనే సంతృప్తి పడుతున్నారు.

ఎన్నికల నినాదాలతో తనఇంటి గోడలు ఖరాబుకాగా ఒక పెద్దమనిషి పోటీచేసే అభ్యర్థులకు ప్రజల ఆస్తుల విలువ తెలియదని గోడలు ఖరాబుచేసే వారు ప్రజలగోడు ఎలా వినగలుగుతారని ప్రశ్నించారు ఒక ఓటు ఐదారు తమ గోడలు ఖరాబుచేసే అభ్యర్థులకు ఓటు చేయకూడదని నిర్ణయించుకున్నారు. మరొకఇంటి యజమానిగోడలపై వాతలు చూచి తాము ప్రజాస్వామ్యానికి ఈవిధంగా మూల్యం చెల్లించుకున్నామని ఎన్నికలలో గోడలు ఖరాబుకాక తప్పదని అన్నారు

భారత మహిళాశాస్త్రవేత్త జె.కె. మోడొకి దక్షిణ ఆఫ్రికాఫెలోషిప్

జోహన్స్‌బర్గ్ ఫిబ్రవరి16 (పి.టి.ఐ.)

భారత విజ్ఞానశాస్త్రవేత్త డాక్టర్ జె.కె. మోడికి ఆఫ్రికాకాన్సర్‌సంఘంఫెలోషిప్‌ను బహూకరించినది

దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షతకు సంబంధించిన నిబంధనల అమలులో ఉన్న వ్యక్తికి, ఆమె దక్షిణాఫ్రికాలో ఉంటూ కాన్సర్ పరిశోధనలు జరుపవచ్చు.

ప్రభుత్వోద్యోగులకు తాత్కాలిక సహాయానికై పెన్ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 16

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పలెనే రాష్ట్రోద్యోగులకు కూడా తాత్కాలిక సహాయం. ఇంటి అద్దె అలవెన్సులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వముద్రణాలయ సంఘం పక్షాన కేంద్ర సంఘం అధ్యక్షుడు ఎస్. కె. వి గుప్త ఐ ఎస్. టి. యు సి అనుబంధ ముద్రణాలయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాజన్ ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

ఎన్. జి. ఓ. ల కోర్కెలను వెంటనే తీర్చాలని వారు కోరారు ప్రభుత్వ ముద్రణాలయాలలో పనిచేస్తున్న వారికి 1970 సంవత్సరం నుండి బాకీఉన్న ఓవర్ టైమ్ అలవెన్సులు వెంటనే చెల్లించాలనీ ఎన్నికల పని చేస్తున్నందుకు ఒక నెల జీతం ప్రోత్సాహకరంగా ఇవ్వాలని విజ్ఞప్తిచేసారు.

ఎన్నికల ప్రచారంలో చలనచిత్రాలు

చండీగఢ్ ఫిబ్రవరి 16 (యుఎన్ఐ)

ఎన్నికల ప్రచారానికి సంబంధించిన తక్కువ నిడివిగల చలన చిత్రాలను అక్కడక్కడా ప్రదర్శిస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వివిధ ప్రదేశాలలో జరిగిన సభలలో ప్రసంగిస్తున్న దృశ్యాలతో కూడిన చిత్రాన్ని అధికార కాంగ్రెస్ తరపున స్థానికసినిమా హాలులో పదర్శిస్తున్నారు

శ్రీమతి గాంధీ తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూతోపాటు వివిధ సందర్భాలలో ప్రజలను పరామర్శ చేస్తున్న సన్నివేశాలుగల మరో చిత్రాన్ని కూడా ప్రదర్శిస్తున్నారు

ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకొనే విధానాన్నీ తెలియజేస్తూ ఎన్నికల కార్యాలయంవారు సినిమా హాళ్ళలో వార్తా చిత్రాలు ప్రవేశ పెట్టారు.

ఘానాలో జనసంఘ్ అధికార కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ

సబ్-ఇన్స్‌పెక్టర్‌తో సహా 9 మందికి గాయాలు

పూనా. ఫిబ్రవరి 16 (యు ఎన్ ఐ)

జననంఘం ఆధ్వర్యాన నిన్న సాయంత్రం ఇక్కడ ఏర్పాటయిన ఎన్నికల ప్రచార సభలో అధికార కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ళు విసిరిన సంఘటనలో ఒక పోలీస్ సబ్-ఇన్స్‌పెక్టర్, ఒక పత్రికా విలేకరితో సహా తొమ్మిది మంది గాయపడ్డారు.

ఈ సంఘటనలో మొత్తం 40 మందికి గాయాలు తగిలాయని వాటిలో 21 మందికి తీవ్ర గాయాలేర్పడ్డాయని జనసంఘ్‌వర్గాల వారు ఆరోపించారు.

వాజినగర్ పాంతంలో జరిగిన ఈ సభలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడగానే పోలీసు సమయానికి వచ్చి పరిస్థితిని చక్కబెట్టారు

ఈ విషయంలో ముగ్గురిని అరెస్టు చేసారు.

ప్రస్తుతం అక్కడి పరిస్థితి ప్రశాంతంగా ఉందని పోలీసులు చెప్పారు.

భారతవిమానం మళ్లింపు సంఘటనపై ప్రభుత్వం దర్యాప్తు

జనసంఘం అధ్యక్షుని అభిప్రాయం

న్యూఢిల్లీ జనవరి 16 (పి.టి.ఐ.)-

భారత విమానాన్ని లాహోర్‌కుమళ్లించిన సంఘటనపై భారత ప్రభుత్వం జరిపించుతున్న అధికార విచారణవల్ల ఎట్టి ప్రయోజనం కలుగబోదని జనసంఘం అధ్యక్షులు ఎ.బి. వాజపేయి ఇక్కడ తెలిపారు ఈ సంఘటనపై దర్యాప్తునకు ఉన్నతాధికార సంఘాన్ని వేయాలని వాజపేయి కోరారు

భారత ప్రభుత్వం ఈ సంఘటనపై ఏమి చేయాలని పి పార్టీ కోరుతున్నదని పత్రికలవారు ప్రశ్నించగా తాము ఏమి చెయదలుస్తున్నది చెప్పవలసినది ప్రభుత్వమని ఉదాహరణకు పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను తెగదెంపు చేసుకొనవచ్చని వాజపేయి అన్నారు

గోడ్సేను సమర్థించినట్టు వచ్చిన ఆరోపణలపై మొరార్జీ దేశాయ్ ఖండన

అహ్మదాబాద్ ఫిబ్రవరి 16 యు ఎన్. ఐ)

మహాత్మాగాంధీని హత్యచేసిన హంతకుడిని దేశభక్తుడుగా తానువర్ణించాననడం మౌనబుద్ధితో అపవాదుపేసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణ మాత్రమేనని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఒక ప్రకటనలో ఖండించారు.

అధికారకాంగ్రెస్ నాయకులు కొందరు ఒక ప్రకటన చేసూ తాను ఆ విధంగా అన్నట్టు పేర్కొని ఖండించడాన్ని పురస్కరించుకుని శ్రీ మొరార్జీ ఈ ప్రకటన చేశారు

ఆయన తమప్రకటనలో ఇలా పేర్కొన్నారు

"మహాత్మా గాంధీని హత్య చేసిన హంతకుడిని ఏనాడూ దేశభక్తుడుగా గాని మంచివాడు గాని వర్ణించలేను. ఈ జాతిక గోడ్సే మహాపరాధం చేసినప్పుడు అతడి తర్కను ఖండించాను గోడ్సేకు విధించిన మరణశిక్షను తగ్గించవలసిందంటూ, మహాత్మా గాంధీ కూడా ఇది ఇష్టం ఉండదంటూ శ్రీ రామదాస్‌గాంధీ ప్రభృతులు నాపద్ధతి పట్ల సవ్యపరుగు నైతం నేను వారి మాటను వినలేదు. మరణశిక్షను తగ్గించరాదని నేను వాదించాను గాంధీజిని హత్యచేయడం మానవాళికే మహాపరాధంగోడ్సే ఉన్మత్తుడు అతడే అమాట బాహాటంగా చెప్పుకున్నాడు కూడా

రాజ్యసభసభ్యుల ఆరోపణ

గాంధీమహాత్ముని హత్యచేసిన నాథూరామ్ గోడ్సే "మంచివాడనీ, నిజాయితీపరుడనీ" శ్రీ మొరార్జీదేశాయ్ అనినట్టు చెబుతున్న రూమార్కులపై నలుగురురాజ్యసభసభ్యులు ఆగ్రహం మొన్న ప్రకటించారు.

నాథూరామ్ గోడ్సే యోధుడనే పేరు సంపాదించతలచి, గాంధీజీని హత్యచేసాడని శ్రీ మొరార్జీదేశాయ్ ఇటీవల అహమదాబాద్‌లో ఒక సభలో అనినట్టు చెబుతున్నారు

రాజ్యసభసభ్యులు శ్రీ శీఠభద్రయాజి, శ్రీ అడన్ అలోరా, శ్రీ జైపురి, శ్రీ ఎ జి కులకర్ణి.

ఇక్కడిశారీచేసిన ప్రకటనలో, ఒకవారితీయుడు, పైపెచ్చు రాజకీయ నాయకుడు అవిరంగా చెప్పారంటే తాము దిగ్భ్రాంతి చెందామనీ ఆర్ ఎస్-ఎస్ తోను, దాని రాజకీయ విభాగమైన జననంఘ్ తోను వతిపక్ష కాంగ్రెసు కలసిపోయినట్లు అ రిమార్కుల ద్వారా స్పష్టమవుతున్నదని అన్నారు

నిజమైన భారతీయులు వ్రతి ఒక్కరు అట్టి రిమార్కులను గర్హించగలరని, అభివృద్ధి నిరోధక శక్తులు మత తత్వశక్తులు నిజరూపం బయటపడగలదనవలో తమ కెట్టి సందేహం లేదని ఆ ప్రకటనలో చెప్పారు

22నుండి బొంబాయిలో ఇ.ఎస్.ఐ. ఆస్పత్రుల స్పెషలిస్టుల సమ్మె

బొంబాయి, ఫిబ్రవరి 16 (యు ఎన్.ఐ)

ఇక్కడ ఇ ఎస్ ఐ ఆస్పత్రులకు చెందిన స్పెషలిస్టులు దాదాపు పందరుందికి తమకు చెల్లించే వ్రతిఫలాన్ని హెచ్చించాలనీ, సర్వీసు నిబంధనలను మెరుగు పరచాలన్న కోర్కెలపై ఒత్తిడి చెయ్యడానికి వచ్చే సోమవారం నుండి నిరవధిక సమ్మె జరుపుతారు.

ఇ ఎస్.ఐ ఆస్పత్రులలో పని చేసే వైద్య నిపుణుల సంఘాధ్యక్షుడు నిన్న వత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, 1964 సంవత్సరంలో ఇ ఎస్ ఐ పథకాన్ని ప్రవేశ పెటినవుడు స్పెషలిస్టులకు నెలకు 150 రూపాయల ప్రతిఫలం నిర్ణయించారి, అప్పటినుండి ఇప్పటివరకు అదే మొత్తం ఇస్తున్నారని తెలిపారు

ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా తమ ఇబ్బందులను వినడానికుకూడా ఇ ఎస్ ఐ అధికారులు అంగీకరించలేదని, అందువల్ల సమ్మె తప్ప తమకు మరో మార్గంలేదని చెప్పారు.

ప్రతిఫలం మొత్తాన్ని 350 రూపాయలకు హెచ్చించాలనీ, సెలవు సౌకర్యాలు కల్పించాలని స్పెషలిస్టుల సంఘం కోరుతున్నది

ఉత్తరప్రదేశ్‌లో 56వేల పోలింగు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

లక్నో, ఫిబ్రవరి 16 [యు ఎన్ ఐ]

లోకసభ అర్ధాంతర ఎన్నికల సందర్భంలో ఉత్తరప్రదేశ్‌లో మొత్తంగా 300 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఎన్నికల డైరెక్టర్ కార్యాలయం అందజేసిన సమాచారంవల్ల తెలుస్తున్నది

1967లో ఉత్తరప్రదేశ్ విధానసభ అర్ధాంతర ఎన్నికలసందర్భంలో 47.125 పోలింగు కేంద్రాలు, 1967లో 42 677 పోలింగుకేంద్రాలు ఏర్పాటు చేసారు

పెడ్యూల్డ్‌జాతుల హాస్టళ్లకు ప్రభుత్వం గుర్తింపు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

షెడ్యూల్డు జాతుల వారికోసం నిర్వహించే హాస్టళ్లను ప్రభుత్వం గుర్తిస్తుందని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ తెలియచేసారు

హైదరాబాద్ జిల్లా షెడ్యూల్డు జాతులు, విముక్తజాతులు, సంచారజాతుల మహాసభల్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం తెలియచేసారు

లంగరు హౌస్‌వద్ద ఈ సభ జరిగింది.

వెనకబడిన జాతుల స్థితిగతుల్ని మెరుగుపరచడానికుగాను ప్రభుత్వం 2కోటి రూపాయలతో ఒక నిధిని ఏర్పాటు చేసినదని ఆయన అన్నారు.

వెనుకబడిన జాతుల గృహ నిర్మాణం కోసం ఇంతవరకు 20 వేల గృహాల్ని నిర్మించడం పూర్తయినదనీ మరో 25 వేల ఇళ్ల నిర్మించడానికి సొమ్ము మంజూరైనదనీ ఆయన చెప్పారు.

గిరిజనులకు గృహ నిర్మాణాల నిమిత్తం స్థలాలు ఇవ్వడానికి నేదళ్ల కోసం పొలాలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం కృషి చేసున్నదనీ, గిరిజనులలో విద్యావంతులైనయువకులు ముందుకువచ్చి తమ జాతుల స్థితిగతులను గురించి ప్రభుత్వానికి విజ్ఞాపనలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి నరసారెడ్డి అధ్యక్షతవహించారు. పేదలకు సంపన్నులకు మధ్య వ్యత్యాసాలను తొలగించడానికి తమ పార్టీ కృషి చేస్తుందని శ్రీ నరసారెడ్డి తమ ప్రసంగంలోఅన్నారు.

తుగ్లక్ పత్రికపై తమిళనాడు ప్రభుత్వం చర్య

వాజపేయి ఖండన

హైదరాబాదు. ఫిబ్రవరి 16 యు.ఎన్.ఐ)

తమిళపత్రిక "తుగ్లక్" బొమ్మలకథను ఒకటి ప్రచురించడంపై దాని లాజా సంచికను తమిళనాడు ప్రభుత్వం నిషేధించడాన్ని జనసంఘం అధ్యక్షులు వాజపేయి నిన్న విమర్శించారు.

ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పత్రికా స్వాతంత్ర్యంపై తమిళనాడు ప్రభుత్వం దెబ్బతీసినదనిఅన్నారు. జనవరి 24వ తేదీన సేలంలో ద్రవిడకజగమ్ మూర విశ్వాసాలకు వ్యతిరేకంగా ఒకసభ జరిపింది. ఆ సందర్భంగా తీసిన ఊరేగింపుపై ఈ బొమ్మల కథను తుగ్లక్ పత్రిక ప్రచురించింది హిందూ దేవుళ్ళ బొమ్మలను చెప్పులతో కొట్టిన వారిపై తగిన చర్య తీసుకొనడానికబదులు రాష్ట్ర ప్రభుత్వం ఈ పత్రికపై చర్యతీసుకొనడం విచిత్రంగా ఉన్నదని ఇది ప్రెస్‌కౌన్సిల్‌కు నివేదించవలసిన అంశమని వాజపేయి అన్నారు.

నిజామాబాద్‌లో స్కౌట్స్,గైడ్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఫిబ్రవరి 16

నిజామాబాద్‌లోని భారత్ స్కౌట్స్ గైడ్స్ అసోసియేషన్ కార్యాలయ భవనానికి జిల్లా కలెక్టర్ శ్రీ డి. శంకరగురు స్వామి గత సోమవారంనాడు శంకుస్థాపన చేసారు

అంతకు ముందు జిల్లా స్కౌట్స్ కమిషనర్ జిల్లా విద్యాధికారి శ్రీ శేషం పంకయ్య స్కౌట్సు పతాకావిష్కరణ చేసారు ఆ తర్వాత ఆయన స్వాగతోపన్యాసం చేసారు

ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర స్కౌట్స్ కమిషనర్ శ్రీ సి ఎస్ మాథూర్ సంస్థ జీవిత సభ్యులకు బాడ్జీలను పంచిపెట్టారు

నిజామాబాద్ జిల్లాలో స్కౌట్స్ గైడ్స్ అసోసియేషన్ కార్యక్రమాలు సాధించిన ప్రగతిని జిల్లా స్కౌట్స్ అదనపు కమిషనర్ శ్రీ బచ్చులాయ్ తమ ప్రసంగంలో వివరించారు

శ్రీ మోహన్‌రాజ్ వందన సమర్పణ చేసారు.

ఉపాధ్యాయులజీతాలను చెక్కులద్వారా చెల్లించే

సముద్రంలో అణ్వస్త్ర నిషేధ ఒప్పందం పట్ల పనిదేశ వైఖరి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (పి టి. ఐ)

సముద్ర గర్భంలో అణ్వస్త్ర ప్రయోగాలను నిషేధించే ఒప్పందం మనదేశం మరికొన్ని దేశాలు కూడా సంతకాలు చేయలేదని అక్కడికి అధికారికంగా తెలియ వచ్చినది

సముద్ర గర్భంలోని నిషిద్ధ సంపదలను పర్యావరణాలు శాంతి వినియోగించుకోవడం ఈ ఒప్పందంవల్ల అవరోధం కలుగవచ్చునన్న అందోళన, ఒప్పందంలోని ఇతర మంచిచెడ్డలను పనదేశం పరిశీలిస్తున్నది

ఈ నెలారంభంలో రష్యా, బ్రిటన్ అమెరికా, దేశాలు మాస్కోలో ఈ ఒప్పందంపై సంతకాలు చేసాయి

ఒప్పందానికి సంబంధించిన ఆర్థిక అంశాలను సమగ్రంగా పరిశీలించ వలసిందిగా ఇతర పర్యవేక్షణ దేశాలకు ఇండియా విజ్ఞప్తి చేసింది

రాజమండ్రి చిత్రకళా ప్రదర్శనంలో హైద్రాబాద్ కళాకారునికి బహుమతి

రాజమండ్రి, ఫిబ్రవరి 16 [పి.టి.ఐ]

జిల్లాకు గత ఆదివారం నాడు ఏర్పాటు చేసిన అఖిల భారత చిత్రకళా ప్రదర్శనంలో, ఆధునిక ప్రధాన పెయింటింగ్ తరగతి కింద బొంబాయి వాస్తవ్యుడు శ్రీ జె రఘు వర్మార్ చిత్రించిన "ఆస్పాపీలో బజారు" చిత్రానికి మూడు వందల రూపాయల ప్రథమ బహుమతి, హైదరాబాద్ వాస్తవ్యుడు శ్రీ బి. ఎ. రెడ్డి చిత్రించిన "పునఃపరిశోధన" చిత్రానికి రూ150. రూపాయల ద్వితీయ బహుమతి లభించాయి

పాశ్చాత్యదాయ నిర్దిష్టమైన రీతిలో ఉత్తమ చిత్రీకరణ బహుమతిని స్థానిక చిత్రకారుడు శ్రీ వి యస్. ఆదార్య పొందారు ప్రథమ "లాండ్ స్కేప్" చిత్రబహుమతి శ్రీ ఎమ్. ఎస్ శాస్త్రి (బొంబాయి) కి లభించింది

పిల్లల పెక్కు మందికి మెరిట్ సర్టిఫికెట్లు లభించాయి.

'సంచార సాయుధ దళం ఏర్పాటు వార్త విద్వేషపూరిత ప్రచారం'

మార్క్సిస్టుపార్టీ బెంగాల్ శాఖ ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 16 (యుఎన్ఐ)

తమ పార్టీ సంచార సాయుధ దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వచ్చిన వార్తలు కొందరు "విద్వేషంతో కావాలని చేస్తున్న ప్రచారమని" మార్క్సిస్టుపార్టీ పశ్చిమ బెంగాల్ శాఖ అభివర్ణించింది.

రాష్ట్రపరిపాలన పీడించినప్పటి నుండి పోలీసులు, నక్సలైట్, సంఘ వ్యతిరేక శక్తులు మన్నగువారు కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టు, ఫార్వర్డ్ బ్లాక్ స్వాంతర వర్గాల పేరేపణలవల్ల తమ పార్టీవారిపై చేసిన దాడులలో మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు 190 మంది చనిపోయారని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బసవ్ పున్నయ్య ఒక పత్రికలో పేర్కొన్నారు

"తమ పార్టీ ఆత్మరక్షణకు తాయ శక్తుల కృషి నలు తుందని వ్యక్తులను చంపడంలోను గూండాదళాలను తమకు విశ్వాసం లేదని" ఆ పత్రికలో పేర్కొన్నారు

"రాష్ట్రంలో గూండాల కార్యకలాపాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే నని" అందులో వివరించారు

చంద్రుడి పరిశోధనలకు భారత శాస్త్రవేత్త గోయెల్ ఎంపిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16

ఈన్నూరులోని ఇండియన్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్‌లో పని చేస్తున్న ప్రొఫెసర్ వి.ఎస్ గోయెల్‌ను ఆ పోలో వ్యోమగాములు తెచ్చిన చంద్రదూళి ఎంత నైట్రోజన్ ఉన్నదో పరిశోధించడానికి అమెరికా జాతీయ అంతరిక్ష పరిశోధనల యంత్రాలు ఎంపిక చేశారని అమెరికా రాయబార కార్యాలయ కిటింగ్ ప్రకటించారు

"మానవుని చంద్ర పరిజ్ఞానాభివృద్ధికి భారత శాస్త్రవేత్తల శక్తి సామర్థ్యాలను వినియోగించుకొంటున్నందుకు నాకు సంతోషంగా ఉన్నదని కిటింగ్ అన్నారు

"మొత్తం సౌరకుటుంబం గురించి మన విజ్ఞానం ఇంకా విస్తృతం కావడానికి ఉపకరించే చంద్రశిల నిర్మాణం గురించి ప్రొఫెసర్ గోయెల్ ప్రయోగాలు చేస్తారు

ప్రొఫెసర్ గోయెల్‌కు పంపే చంద్రదూళి కొలది గ్రాముల బరువుంటుంది దానిని విమానంలో అందరాకు పంపుతారు. ఆయన దానితో కొన్ని ప్రయోగాలు చేస్తారు

ప్రొఫెసర్ గోయెల్ కార్నిగీ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్‌లో రసాయన శాస్త్రంలో డాక్టరేట్ తీసుకున్నారు ఆయన శాఖ అణుపరిశోధనాగారంలో బొంబాయి చంద్రదూళికి రేడియో ధార్మిక గుణం కల్పించి ఆ తరువాత చాలా పరిశోధక సౌకర్యాలున్న ఇండియన్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్‌లో రేడియో కెమికల్ పరిశీలనలు జరుపుతారు

ఈ పరిశోధనల ఫలితంగా చంద్రునిలోను సౌరకుటుంబంలోను ఉన్న రసాయనాలు గురించి అమూల్య రహస్యాలు తెలియవచ్చు

నూర్యుని దగ్గరనుండి అనుక్షణము సౌరగాడ్పులు బయలుదేరి వస్తుంటాయి కనుక చంద్ర శిలలపైన నైట్రోజన్ ఒక పొరలాగ ఉండవచ్చునని చంద్రదూళి రేడియో ధార్మికగుణం కల్పించడంతో ఈ పొర విడిపోతుందనీ, ఆ తరువాత చంద్రదూళిలో ఎంత నైట్రోజన్ ఉన్నదో కనిపెట్టి వివరిస్తుందనీ అన్నారు శ్రీ గోయెల్

ఆయన ఉల్కలమీద జరుపవలసిన పరిశోధనలకు ఉపకరిస్తారు, కాన్పూరులో న్యూక్లియర్ కెమిస్ట్రీ లేబొరేటరీ నిర్మించడానికి ఆయన తోడ్పడారు

శ్రీ గోయెల్ ఈ పరిశోధనలు ఒక సంవత్సరంపాటు చేసారు.

గ్రామ వెలుగు నాట్యమండలి చతుర్థ నాటకోత్సవాలు

దేవరపాల ఫిబ్రవరి 16

[illegible] మండలంలో హుజూర్ పర్గణా తాలూకా [illegible] గ్రామవెలుగు నాట్యమండలి [illegible] తేదీనుండి వారంరోజులపాటు [illegible] నాటకోత్సవాలను నిర్వహించింది ఈ పోటీలలో గెలుపొందిన నాటకాలు నాటిక ఏకపాత్ర కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి

ఉత్తమ నాటక ప్రదర్శన: 'కొడిగట్టిన దీపాలు' సమర్పణ యువజన నాట్యకళా మండలి, కలపకోవ.

ద్వితీయ ఉత్తమ నాటక ప్రదర్శన బహుమతి సమర్పణ సమర్పణ. ప్రభుత్వోద్యోగుల సమాఖ్య, రేపాల

నాటకాలలో ఉత్తమ నటుడు: 'సమర్పణ'లో 'రవి' పాత్రధారి శ్రీ ఎస్ విశ్వనాథం

నాటకాలలో హాస్యనటుడు: 'సమర్పణ'లో "వికారం" పాత్రధారి శ్రీ పి. కృష్ణమూర్తి

నాటికలలో ఉత్తమదర్శకత్వం: 'కొడిగట్టిన దీపాలు' యూనిట్

ప్రత్యేక బహుమతులు

'కొడిగట్టిన దీపాలు'లో రంగయ్య పాత్రధారి శ్రీ బి నర్సయ్య

'కొడిగట్టిన దీపాలు'లో యాదగిరి పాత్రధారి శ్రీ యస్ కోటయ్య

నాటికలు

ఉత్తమ ప్రదర్శన- వెంకన్న కాపురం సమర్పణ: యువజన నాట్య కళామండలి కలకోవ

ద్వితీయ ఉత్తమ ప్రదర్శన- బూరల మూకుడు' సమర్పణ: మూసీ అర్థియేటర్స్ తాడువాయి

ఉత్తమ నటుడు- వెంకన్న కాపురంలో వెంకన్న పాత్రధారి శ్రీ సి హెచ్ వెంకటేశ్వర్లు ఉత్తమ హాస్యనటుడు 'వెంకన్న కాపురం'లో వెంకటేశ్వర్లు పాత్రధారి శ్రీ ఎ. యల్ ఎస్ రావు.

ఉత్తమదర్శకత్వం' బూరెల మూకుడు యూనిట్.

ప్రత్యేక బహుమతులు

బూరెల మూకుడు'లో శెట్టి పాత్రధారి శ్రీ ఎ నాగబ్రహ్మచారి

'చదువెందుకు'లో సత్యయ్య పాత్రధారి శ్రీ యలకా వటారెడ్డి

ఏకపాత్రాభినయం

ఆలూరి నిత్యపరాజు సమర్పణ శ్రీ డి వెంకటేశ్వర తిమ్మవరం.

శ్రీ కార్యక్రమాలకు శ్రీ కె సూర్య నారాయణ శ్రీ కళానికేతన్ హైదరాబాద్, న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు

"వివాదం లేబర్‌కోర్టుకు పంపే ముందు యజమాని వాదం వినాలనే నిర్బంధం లేదు"

బొంబాయి హైకోర్టు రూలింగ్

బొంబాయి, ఫిబ్రవరి 16 యుఎన్ఐ

పారిశ్రామిక సంస్థల ఉద్యోగులకు యజమానులకు మధ్య ఉత్పన్నమైన వివాదాలను యజమానివాదం వినకుండా లేబర్ కోర్టు పరిశీలనకు పంపడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారంకలదనీ ముందుగా యజమానుల వాదం తెలుసుకోవలసిన అగత్యం లేదని బొంబాయి హైకోర్టునిన్న రూలింగ్ ఇచ్చినది

గోదెజీ సబ్సిడీల కంపెనీలో యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడ్డ వివాదాన్ని లేబర్ కోర్టు పరిశీలనకు పంపుతూ 1966లో మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా కంపెనీ తరఫున దాఖలు చేసిన రిట్ పై హైకోర్టు పైవిధంగా అభిప్రాయం ప్రకటించినది

ఉన్నత పాఠశాలకు ఆర్థిక సహాయానికై విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 16

ఆంధ్ర యువతీమండలి ఉన్నత పాఠశాల వారికోత్సవం ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎ జె సోమసుందరం అధ్యక్షతన జరిగింది

గత రెండు సంవత్సరాలుగా ఎస్ ఎస్ సి పరీక్షలో ఈఉన్నత పాఠశాల విద్యార్థులు నూటికి నూరుపాళ్ళు విజయవంతము కావటాన్ని శ్రీ సోమసుందరం ప్రశంసించారు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికై చేస్తున్న కృషిని ఆయన మెచ్చుకున్నారు

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి బి.వి.ఎస్. విజయలక్ష్మి ఈ సభలో ప్రసంగిస్తూ ఈ ఉన్నత పాఠశాల ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యల పరిష్కారానికై ప్రభుత్వము, ప్రజలూ తమ సహకారాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

యడపల్లి పాఠశాల వార్షికోత్సవం

యడపల్లి, ఫిబ్రవరి 16

యడపల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశానికి గవర్నమెంటు ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

నిజామాబాద్ గవర్నమెంటు జూనియర్ కాలేజి ఇన్‌చార్జి తమ ఉపన్యాసంలో తల్లిదండ్రులు పిల్లలను పోషించుటలోతగు శ్రద్ధ వహించవలసిందనీ, విద్యార్థులు విద్యనూ అర్థించుటలో తగు కృషి చేయవలెననీ సూచించారు.

పాఠశాల నూతన భవన నిర్మాణానికై శ్రద్ధవహించగలనని, పాఠశాల అవసరాలను నెరవేర్చగలననీ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రేణుకా దాసరావు హామీ ఇచ్చారు.

విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు.

శ్రీ టి పూర్ణచంద్రరావు ప్రసంగిస్తూ ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి వారి విధులను నిర్వహించిన నాడే విద్యా ప్రమాణములు పెరుగునని తెలిపారు.

అంతకు ముందు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి నారాయణ ముఖ్య అతిథులను పరిచయము చేసి పాఠశాల నివేదిక సమర్పించారు

ఆ తర్వాత "గుమాస్తా" "లిపరకు మిగిలేది" నాటకాలు ప్రదర్శించారు

శ్రీ పి నాథాయణ వందన సమర్పణ చేసారు.

ఉస్మాన్‌గంజ్ దరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

16-2-71

తెల్ల జొన్నలు	98-00	102-00
పప్పు	73-00	84-00
పప్పులు	72-00	75-00
పసుపు	180-00	214-00
కందులు	112-00	114-00
ఎర్రకందులుచిన్నవి	95-00	100-00
పెసలు	115-00	120-00
మినుములు	135-00	140-00
శనగలు	88-00	90-00
ఉలవలు	62-00	63-00
తెలుపు	72-00	80-00
నువ్వులు	60-00	68-00
ఆవిలు	55-00	56-00
మక్క జొన్నలు	56-00	58-00
మిర్చి	250-00	400-00
చింతపండు	125-00	225-00
ఎలిగడ్డ	80-00	130-00
ఉలిగడ్డ	18-00	17-00
గోధుమలు	95-00	125-00
ఎర్ర గోధుమలు	—	
ఉసుములు	108-00	110-00
కుప్పలు	250-00	285-00
ఇలాతి పలుకులు		—
పెదవి	224-00	228-00
అముదాలు	153-00	154-00
పెద కంది పప్పు	156-00	158-00
చిన్న కంది పప్పు	138-000	143-00
మినప పప్పు	196-00	200-00
పెసర పప్పు	162-00	165-00
శనగ పప్పు	102-00	103-00
నిరశనగ పప్పు	120-00	124-00
ధనియాలు	200-00	220-00
ఇలాతి తాయ	125-00	130-00

నిరోధ్

కుటుంబ నియంత్రణకు సులువైన, సురక్షితమైన పద్ధతి

తమకు, పిల్లలు యాదృచ్ఛికంగా కావాలనుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్లు చేసుకోవచ్చు. పిల్లలు పుట్టటాన్ని మీ కోరిక ప్రకారం వాయిదా వేసుకునే శక్తిని మీకు నిరోధ్ యిస్తుంది. నిరోధ్ (కండోమ్) సులువైనది, సురక్షితమైనది కాబట్టి ప్రపంచమంతటా దానిని వుపయోగిస్తున్నారు. నిరోధ్‌ను వుపయోగించటంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినదు. నిరోధ్ మేలిరకం రబ్బరుతో తయారుచేయబడింది. దానికి ప్రభుత్వం సబ్సిడీయిస్తోంది. అందువల్లనే 15 పైసలకూ 3 చొప్పున తక్కువ ధరకు నిరోధ్‌ను అమ్ముతున్నారు నిరోధ్ రబ్బరు తొడుగులను కిరాణా దుకాణాలు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్లు, క్లీనీ దుకాణాలు మొదలైన చోట్ల అమ్ముతున్నారు. తమకుటుంబం మంచినికోరుకునే పురుషులకు—నిరోధ్

తమిళ 70/15.



హెర్కులస్ రోలింగ్ షటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

104 స్టీల్ సెంటర్ ఐరన్ మార్కెట్ బాంబే-9. ఫోన్: 326686.

Grams "HERCULES"

బ్రాంచీలు:

మేనేజర్: శ్రీనివాస్ టాంజనిరంగ్ కార్పొరేషన్ సేవన్‌రోడ్, పవర్‌పేట ఏలూరు. (పశ్చిమగోదావరి జిల్లా ఫోన్: 258

మేనేజర్: కె గోపాలయ్య రాజావీధి అనంతపూర్

మేనేజర్: సి ఎస్ రెడ్డి 40/44-డి రత్నా సెవన్‌రోడ్. కర్నూల్

(Gautam)



మీ అభిమాన సినీమా తారలయొక్క బొమ్మల కార్డులు

పై బొమ్మలో జయలలిత చూపబడింది. తెరపై వన్నెకెక్కిన పలువురు తారల రంగు రంగుల బొమ్మలతో వరుసగా ఎన్నో బొమ్మల కార్డులు సూపర్ డస్ట్ టీ ప్రాగే వారికి ఉచితంగా యివ్వబడుతున్నాయ్.

ఇతర అద్వితీయమైన ఆకర్షణలు

మద్రాసులో మరియు ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు, ఒరిస్సా, తమిళనాడు లయొక్క ముఖ్య పట్టణాల్లో యివి లభ్యమవుతాయి.

కలకత్తాలో నలుగురు నక్సలైట్ల కాల్చివేత

కలకత్తా, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

తూర్పు కలకత్తాలోని బేలియాఘాటా ప్రాంతంలో జరిగిన ఒక సాయుధ సంఘర్షణలో పోలీసులు నలుగురు నక్సలైట్లను కాల్చివేసారు

నక్సలైట్ల రహస్య సమావేశం జరుగుతున్న చోటుపై పోలీసులు మూకుమ్మడిగా దాడి చేసినట్లు పోలీసు డిప్యూటి కమీషనర్ శ్రీ దేవి రాయ్ చెప్పారు

పోలీసులు దాడి చేసినపుడు నక్సలైట్లు వారిపై బాంబులతోను తుపాకులతోను ఎదుర్కొన్నారని అయన అన్నారు

ఆరుగురు పోలీసులకు గాయాలు తగిలాయి

పోలీసులు--అపుడు తిరిగి కాల్పులు జరిపగా నలుగురు నక్సలైట్లు అక్కడికక్కడే చనిపోయారు.

ఈ సందర్భంలో 90 మందిని అరెస్టు చేసారు.

"పరిమితికి మించిన ఆస్తి మీకే"

ప్రశ్న వేసిన యువకునికి జగజీవన్‌రామ్ జవాబు

జైపూర్ ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు రక్షణమంత్రి అయిన శ్రీ జగజీవన్ రామ్ మొన్న ఇక్కడొక సభలో ప్రశ్న వేసిన వ్యక్తికి జవాబుగా. "గరిష్ఠ పరిమితికి మించి ఉన్న నా ఆస్తిని మీకు ఇచ్చి వేస్తానని" అన్నారు

జైపూర్ జూనియర్ వాణిజ్యమండలి అధ్యక్షుడు ఏర్పాటైన సభలో "మీ దగ్గర ఉన్న ఆస్తిని పేదలకు పంచిపెట్టి చెయ్యడం ఎప్పుడు." అని ఒకరు ప్రశ్నించగా శ్రీ జగజీవన్ రామ్ పైవిధంగా సమాధానం చెప్పారు

శివసేన పిలుపు మేరకు కళ్యాణ్‌లో హర్తాళ్

కళ్యాణ్, ఫిబ్రవరి 16 యుఎన్ ఐ

శివసేన ఇచ్చిన పిలుపునకు పురస్కరించుకొని కళ్యాణ్‌లో సంపూర్ణ హర్తాళ్ జరిగింది

అయితే ఆస్పత్రులు పాలనరవరం వంటి అత్యవసరసర్వీసుల మినహా పట్టణమంతా బంద్ జరిగింది కళ్యాణ్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని సిబ్బంది సంఖ్య చాలా స్వల్పంగా ఉంది

గత ఆదివారం నాడు శివసేన కార్యకర్తలు జనసంఘ్ కార్యకర్తలకు మధ్య జరిగిన ఘర్షణను పురస్కరించుకొని బంద్ జరిగింది

ఆర్. నాగేశ్వరరావు స్మారక సంఘం

హైదరాబాద్ ఫిబ్రవరి 16

ఆంధ్రభూమి 14వ తేదీ సంచికలో ఆర్. నాగేశ్వరరావు స్మారక సంఘానికి సంబంధించిన వార్తలో శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు ఎన్ టి రామారావు సి నాగభూషణం డైరెక్టర్లు బోర్డు సభ్యులు అని పొరపాటున వచ్చితమైనది వారు సంఘానికి సహకార మివ్వడానికి అంగీకరించారో కాని డైరెక్టర్ల బోర్డు సభ్యులుకారు.

బియ్యం, బెల్లం ధరలపెంపుపై లంక తాత్కాలికంగా విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 16

కర్నూలు జిల్లా వాణిజ్య మండలి సమవార్షికోత్సవం స్థానిక జిల్లా పరిషత్ హాలులో గత శనివారంనాడు రాష్ట్ర మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ రామచంద్రరావు కళ్యాణి అధ్యక్షతన జరిగింది

ఈ ఉత్సవాన్ని ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె విజయభాస్కరరెడ్డి పౌర సరఫరాల శాఖ మంత్రి బియ్యం బెల్లం ఎగుమతులపై ఉన్న ఆంక్షలు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశాలు కాదనీ దేశంలోని ఇతర రాష్ట్రాలతోపాటు రాష్ట్రము కూడా ఈ నిబంధనలను సవరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామనీ అన్నారు ఆహార పదార్థాల కలిగి చక్కెర విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించే వారిని శిక్షించేందుకు తగువిధంగా చట్టాన్ని సవరించవలసిందిగా కూడా కేంద్రాన్ని కోరిందని తెలియజేసారు

అమ్మకం వస్తు విషయమై ప్రసారమైనా భూతలింగం కమిటీ రిపోర్టు అందిన తరువాత చేబర్సు వారితో సంప్రదించి చట్టంలో తగు మార్పులు చేసారని మంత్రి శ్రీ భాస్కరరెడ్డి అన్నారు వ్యాపారులు అధికార పద్ధతిగా అవగాహన ఏర్పడేందుకుగాను చేంబర్సు వారు లీగల్ అడ్వైజరీ కమిటీలు ఏర్పరచి చిన్న వ్యాపారులకు చట్టం విషయం సులభముగా తెలిసేటట్లు చేయాలని హైదరాబాదు నూనె మిలరుల సంఘంవలె తామే అప్పుకం వస్తు వనూలు బాధ్యత వహించాలనీ మంత్రి వివరించారు

మంత్రి శ్రీ రామచంద్ర రావు కళ్యాణి తన అధ్యక్షోపన్యాసంలో ప్రభుత్వం వ్యాపారులను ఎప్పుడు చిన్నచూపు చూడదనీ తన లెక్కలు సక్రమంగా చూపగల వ్యాపారి ప్రభుత్వానికి చాలా నచ్చిన హితుడని అంటూ రాయలసీమలోగల కర్నూలు మార్కెట్ యార్డు లన్నిటికంటే కర్నూలు మార్కెట్ యార్డు చాలా పెద్దదే కాక చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నదనీ. అందుకు కారణం యోగ్యుడూ నిస్వార్థసేవాపరుడు నగు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షుడుగా నుండటమేనని అన్నారు

పనుతం ఉన్న మార్కెట్ యార్డును విస్తరించవలసేందుకు ఇరవై 150 అంగళ్లు నిర్మిస్తారనీ అందుకుగాను 50 ఎకరాల స్థలం సమకూర్చడానికైనా ప్రయత్నాలు జరుగుతున్నాయనీ మంత్రి తెలియజేసారు

ఈ సందర్భంలో శ్రీయుతులు కె బి శేషయ్య, మాకం సుబ్రహ్మణ్యం, ఎన్ ఎస్ గుప్త, నాగిమూర్తి వక్తృతలు వినగలిగారు.

శ్రీ కె వెంకటాచలం శెట్టి వందన సమర్పణ చేసారు

యువతీ మండలి ఉన్నత పాఠశాలకు ఆర్థిక సహాయానికై విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 16

ఆంధ్ర యువతీమండలి ఉన్నత పాఠశాల వారికోత్సవం ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎ జె సోమసుందరం అధ్యక్షతన జరిగింది

గత రెండు సంవత్సరాలుగా ఎస్ ఎస్ సి పరీక్షలో ఈఉన్నత పాఠశాల విద్యార్థులు నూటికి నూరుపాళ్ళు విజయవంతము కావటాన్ని శ్రీ సోమసుందరం ప్రశంసించారు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికై చేస్తున్న కృషిని ఆయన మెచ్చుకున్నారు

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి బి.వి.ఎస్. విజయలక్ష్మి ఈ సభలో ప్రసంగిస్తూ ఈ ఉన్నత పాఠశాల ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యల పరిష్కారానికై ప్రభుత్వము, ప్రజలూ తమ సహకారాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

పాదనగర్ సహకార సంఘాలకు సబ్సిడీలు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి

పాదనగర్ ఫిబ్రవరి 16

ఉన్ని ప్రాథమిక సహకార సంఘముల సమావేశం ఇటీవల శ్రీ జి. లింగయ్య అధ్యక్షతన హైదరాబాదులో జరిగింది.

1968 నుండి ఉన్ని పారిశ్రామిక ప్రాథమిక సహకార సంఘములకు రిబేటు. పొదుపు సబ్సిడీల రూపేణా ముట్టవలసిన డబ్బు ఇంతకాలంగా ప్రభుత్వం విడుదల చేయనందున ఉన్ని పరిశ్రమ చాలా సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నదనీ వేలాది బీద ఉన్ని పారిశ్రామికుల నిరుద్యోగులై ఇబ్బందులపాలుగుచున్నారనీ ఈ విషయాలను సానుభూతితో గమనించి సహకార సంఘాలకు ముట్టవలసిన డబ్బును వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలనీ ఈ సమావేశంలో కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు

త్వరలో ప్రధుల్యం తగువర్యతీసుకొనకుంటే కాటీ డైరెక్టర్ కార్యాలయం వద్ద నిరవధిక సత్యాగ్రహాలు జరుపుతామని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

మార్క్సిస్టు కార్యాలయంపై బాంబుల దాడి

కృష్ణనగర్ ఫిబ్రవరి. 16 (యు ఎస్ ఐ)

కృష్ణనగర్‌లోని అమిన్ బజార్‌లో గల మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయంలో కొంతమంది వ్యక్తులు విసిరిన నాలుగు పెట్రోలు బాంబుల వల్ల కార్యాలయంలోని కొన్ని తలుపులు, కిటికీలు కాలిపోయినట్ల పోలీసులు చెప్పారు

ఇంతవరకు ఎవరిని కూడా అరెస్టు చేయలేదు.

ఆట్నూరు తాలూకా గ్రామంలో ఒకని మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

ఉట్నూరు ఫిబ్రవరి 16

